

అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి తదితరులు



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కిరీటంతో సత్కరిస్తున్న నాయకులు



ఎంపీ అంబికాకు జేఎన్‌టీయూ సిబ్బంది శుభాకాంక్షలు



అనంతపురం నగరంలోని ఆర్‌ఎఫ్ రోడ్డులో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ



రాయదుర్గంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు



అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌కు మెప్మా సిబ్బంది శుభాకాంక్షలు



శింగనమల ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

హ్యాపీ న్యూ ఇయర్



- జిల్లా వ్యాప్తంగా సందడి
- నాయకుల ఇళ్ల వద్ద హడావుడి



కళ్యాణదుర్గం: ప్రజావేదిక వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

అనంతపురం అర్బన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. నాయకుల ఇళ్ల వద్ద అభిమానులు, అనుచరగణం సందడి చేశారు. పుష్ప గుచ్ఛాలు, పండ్లు, స్వీట్లను అందజేశారు. మరికొందరు నోటు పుస్తకాలు, పూల కుండీలు, పెన్నులను అందజేశారు. గజ మాలలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.

● అనంతపురం నగరంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, తలారి ఆదినారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

● ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, ఎంపీ బీకే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఇళ్ల వద్ద నాయకులు, కార్యకర్తలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడి నేతృత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు కేఎం జకీవుల్లాకు ఆయన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



అనంతపురం: ఆర్‌ఎఫ్ రోడ్డు వెంకటేశ్వరస్వామి ఆలయంలో కిక్కిరిసిన భక్తులు



మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు

పని చేయకున్నా జీతం

- ఇంటింటికీ తిరగని రేషన్ వాహనాలు
- ఎండీయూ ఆపరేటర్లకు విధిగా వేతనాలు
- ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ప్రజలు



పుట్లూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు తిరగకపోయిన ఎండీయూ ఆపరేటర్లకు వేతనాలు మాత్రం అందుతూనే ఉన్నాయి. మండల అధికారుల నిర్లక్ష్యంతోనే నేటికీ వారికి వేతనాలు అందుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలవ్యాప్తంగా 13సచివాలయాల పరిధిలో 8 రేషన్ పంపిణీ వాహనాలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో వీటిని నిర్వహించేవారు. 23 పంచాయతీల్లో సుమారు 10నుంచి 15గ్రామాల్లోనే ఈ వాహనాల ద్వారా ఇంటింటికి తిరిగి రేషన్ పంపిణీ చేసేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినా వీటిలో ఎలాంటిమార్పులేదు. అధికారులు చూసీచూడనట్లు ఉండటంతోపాటు బిల్లులు యథావిధిగా మంజూరవుతు న్నాయి. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో ఒక్కో వాహనానికి రూ.70వేలు డిపాజిట్ చేసుకొని సదరు వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేశారు. రేషన్ పంపిణీచేసే వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ చేయడంతోపాటు అతడికి ప్రతినెలా రూ.18వేలు వేతనం ఇచ్చేవారు. ఈ వేతనంలో రూ.3వేలు వాహన రుణానికి కట్ చేసుకొని రూ.15వేలు ఇచ్చేవారు. ఇలా ఆపరేటర్లు వారికొచ్చే జీతం నుంచి 72 కంతులు చెల్లించేవిధంగా రుణసదుపాయం కల్పించారు.

ఇటీవలే బిల్లుల మంజూరు

రేషన్ పంపిణీ వాహనాల విషయంలో ఎవరు తలదూర్చలేని విధంగా నిబంధనలు ఉన్నాయి. వాహనాలు కొనుగోలు చేసే సమయంలో రిజిస్ట్రేషన్ చేయడంతో మార్పు చేసేందుకు వీలులేకుండా పోయింది. దీంతో పలుగ్రామాల్లో వైసీపీ మద్దతుదారులు చెప్పిందే జరుగుతోంది. నిరుపేదల ఇళ్లవద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాల్సి ఉంటుంది. వాటితో పాటు ప్రభుత్వ పాఠశాలలకు సైతం ఈ వాహనాల్లోనే రవాణా చేయాల్సి ఉంటుంది. కానీ వీటికి విరుద్ధంగా వాహనాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని గ్రామాల్లో స్టోర్ల వద్దకు వెళ్లి రేషన్ తెచ్చుకుంటున్న దాఖలాలు ఉన్నాయి. దీంతో పలు గ్రామాల్లో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ వాహనాలు తిప్పకుండానే వేతనాల రూపంలో లక్షల రూపాయలను దోచేస్తున్నారు. మండలంలోని 8 రేషన్ వాహనాలకు ఆరునెలల వేతనాలకు సంబంధించి రూ.8.64లక్షలను ఇటీవల చెల్లించారు. పని చేయకపోయినా వేతనాలు ఇస్తుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఇంటింటికీ రావడం లేదు..

మా గ్రామంలో ఎన్నడూ ఇంటింటికి వచ్చి రేషన్ ఇచ్చిన పాపాన పోలేదు. ప్రతినెలా దాదాపు గ్రామంలోనే కిలోమీటర్ మేర రేషన్‌షాపునకు వెళ్లి సరుకులు తెచ్చుకుంటున్నాం. ఈ వాహనాల జాడ ఎక్కడా కనిపించదు. కొందరు వృద్ధులైతే చాలా దూరం నడిచి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ వాహనాలకు లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా ఎలాంటి ఫలితం లేదు.

- రామాంజనేయులు, కడవకల్లు

నా దృష్టికి రాలేదు..

మండలంలో రేషన్ వాహనాలు తిరగని విషయం నా దృష్టికి రాలేదు. ఏ గ్రామంలోనైనా ఇంటింటికి వాహనాలు వచ్చి రేషన్ పంపిణీ చేయకపోతే మాకు ఫిర్యాదు చేయవచ్చు. రాతపూర్వకంగా అయినా, ఫోన్‌లో అయినా ఫిర్యాదుచేస్తే చర్యలు తీసుకుంటాం.

- రాజా, సివిల్‌సప్లై అధికారి

వేటాడిన ఒంటరితనం

- ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం
- స్నేహితురాలు దూరం పెట్టడమే కారణం



చిన్న తిప్పమ్మ (ఫైల్)



చిన్న తిప్పమ్మ రాసిన లేఖ

అనంతపురం క్రైం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పసితనంలోనే తల్లి దండ్రులను కోల్పోయింది. ఆ లోటు నిత్యం వెంటాడింది. బడిలో, కాలేజీలో స్నేహితులే ప్రపంచం అన్నట్లు గడిపింది. ఆర్డీటీ ప్రోత్సాహంతో ఇంటర్ వరకూ చేరుకుంది. హాస్టల్‌లో తన జూనియర్ అయిన మరో బాలికతో స్నేహం పెంచుకుంది. ఎంతలా అంటే.. తనలో అమ్మను చూసుకుంది. ఏ కారణం చేతనో తను దూరం పెట్టడాన్ని జీర్ణించుకోలేక బలవన్మరణానికి పాల్పడింది. నగర శివారులోని ఓ జూనియర్ కాలేజీలో విద్యార్థిని చిన్న తిప్పమ్మ(17) ఆత్మహత్యకు కొన్నేళ్లుగా వెంటాడుతున్న ఒంటరితనమే కారణమని భావిస్తున్నారు. ఆమె మృతిపట్ల విద్యార్థి సంఘాలు, బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సూసైడ్ నోట్ సహా పలు వివరాలను సేకరించిన పోలీసులు.. ప్రాథమికంగా అది ఆత్మహత్యేనన్న నిర్ధారణకు వచ్చారు.

ఆత్మహత్యే.. అయినా..

విడపనకల్లు మండలం పాల్తూరుకు చిన్న తిప్పమ్మ కాలేజీ హాస్టల్‌లో ఉంటూ.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. తన స్నేహితురాలి గదిలో పడుకునేందుకు ప్రయత్నించి, తిరస్కారానికి గురైన ఆమె బుధవారం తెల్లవారు జామున డైనింగ్ హాల్‌లో చీరతో ఉరివేసుకుంది. చిన్న తిప్పమ్మ తండ్రి 15 ఏళ్ల క్రితం, తల్లి ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందారు. దీంతో ఆర్డీటీ సంస్థ చిన్న తిప్పమ్మను, ఆమె అక్క తిప్పమ్మను చదివిస్తోంది. తిప్పమ్మ చదువు పూర్తి చేసి ఉద్యోగ వేటలో ఉండగా, చిన్న తిప్పమ్మ ఇంటర్ చదువుతోంది. ఆమె ఆత్మహత్య గురించి తెలుసుకున్న అనంతపురం రూరల్ సీఐ శేఖర్, ఎస్ఐ రాంబాబు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీసీ పుటేజీనీ పరిశీలించారు. అది ఆత్మహత్యేనని నిర్ధారించుకున్నారు. కానీ బుధవారం రాత్రి 8.30 గంటలు దాటినా.. ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. పోస్టుమార్టం కూడా చేయలేదు.

బై.. మా..

చిన్న తిప్పమ్మ గ్రీన్ ఇంక్‌తో ఓ కాగితంపై సూసైడ్ నోట్ రాసింది. 'బై మా.. ఇంక నువ్వు నన్ను చూడలేవు. ముట్టుకోలేవు. ఈ ఒక్క రోజు నీ దగ్గర పడుకుంటా అని నైట్ ఎంత అడిగినా నువ్వు వినలేదు. గుడ్ బై మా..' అని అందులో రాసింది. గతంలో రాసిన మరో లేఖలో 'నిన్ను అమ్మా అని పిలవాలనుంది.. కానీ పిలవలేకున్నా..' అని రాసినట్లు సమాచారం. మరో పేపర్‌లో.. 'నో పేరెంట్స్.. లైఫ్ ఈస్ డార్క్.. ఎగ్జాంపుల్ మీ..' అని రాసుకుంది. ఇలాంటివన్నీ ఆమె మానసిక స్థితిని తెలియజేస్తున్నాయి.

(మరిన్ని వివరాలు మెయిన్‌లో..)

బాగా చదువు చెప్పండి: కలెక్టర్



కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్

యాడికి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించేలా మెరుగైన విద్యాబోధన అందించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. యాడికి కేజీబీవీని డీఈఓ ప్రసాద్‌బాబు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీ దేవితో కలిసి బుధవారం ఆయన తనిఖీ చేశారు. బాలికల ఆరోగ్య పరిస్థితి, అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. డ్రైనేజీ సమస్యను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య పరిష్కారానికి అవసరమయ్యే రూ.6.20 లక్షలను మండలంలోని నిధుల నుంచి ఖర్చు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వీలుకాకపోతే ఆర్‌డబ్ల్యుఎస్ నుంచి వర్క్ ఆర్డర్ తెప్పించుకుని పనులు చేయాలని సూచించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మండల వివరాలను తహసీల్దారు ప్రతాప్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

● పిన్నేపల్లి చెరువుకు మరమ్మతులు చేయాలని సాగునీటి సంఘం అధ్యక్షుడు విశ్వేశ్వరరావు గ్రామస్థులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాయలచెరువు చెరువు మట్టి పొలాలకు తోలుకునేందుకు అనుమతి ఇవ్వాలని రైతులు విన్నవించారు. యాడికి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల కొరత తీర్చాలని టీడీపీ మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తాంద్ర విక్రమ్, రామచంద్రారెడ్డి తదితరులు కోరారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ లికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

తరుణగ్రహీతలు/హామీదారులు : నం.1) మెసర్స్ ప్రొఫెషనల్ పవర్ సిస్టం డి.నం.7/490, రెహమత్ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. నం.2) శ్రీ ఎస్.మహబూబ్‌బాషా, తండ్రి ఎస్.నజీర్‌బాషా, డి.నం.7/490, అప్‌స్టైర్, రెహమత్ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. నం.3) శ్రీమతి ఎస్.అస్మా ప్రవీణ్, భర్త ఎస్. మహబూబ్‌బాషా, డి.నం.7/490, అప్‌స్టైర్, రెహమత్ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. నం.4) శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదీర్ జీలాన్, తండ్రి ఎస్. గౌస్ మొహిద్దీన్, డి.నం.7/648, రెహమత్ నగర్, అనంతపురం-515001 వారి నుండి 18.12.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయిలతో కలిపి 17.12.2024 నాటికి రూ.25,06,315/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఆరు వేల మూడు వందల పదిహేను మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-ఎ : (శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదీర్ జీలాన్ తండ్రి ఎస్. గౌస్ మొహిద్దీన్‌కు చెందిన ఆస్తి)

నారాయణపురం గ్రామ పొలం, మరియు పంచాయతీ ఏరియా, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా అందులో గల సూపర్‌స్ట్రక్చర్ నిర్మాణం & ప్రస్తుతం భవిష్యత్ల ఆస్తి యావత్తు. ఆస్తి వివరాలు దిగువ ఇవ్వబడినవి: బాబు : ప్రభుత్వ మెట్ట, సర్వే నం.105, విస్తీర్ణం ఎ.10.00 పైకి, విస్తీర్ణ ఎకరాలు 0.86 పైకి, ప్లాట్ నం.59, విస్తీర్ణ ఎకరాలు 0.02 1/2, హెచ్.ఎస్ : 0.010. సరిహద్దులు : తూర్పు: రోడ్, పశ్చిమం: ప్లాట్ నం.10, ఉత్తరం: ప్లాట్ నం.60, దక్షిణం: ప్లాట్ నం.58. కొలతలు: తూర్పు - పశ్చిమం : 46 అ.లు లేదా 14.03 మీటర్లు. ఉత్తరం - దక్షిణం : 23.6 అ.లు లేదా 7.19 మీటర్లు.

షెడ్యూలు-బి : (శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదీర్ జీలాన్ తండ్రి ఎస్. గౌస్ మొహిద్దీన్‌కు చెందిన ఆస్తి)

నారాయణపురం గ్రామ పొలం మరియు పంచాయతీ ఏరియా, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా అందులో గల సూపర్‌స్ట్రక్చర్ నిర్మాణం & ప్రస్తుతం భవిష్యత్ల ఆస్తి యావత్తు. ఆస్తి వివరాలు దిగువ ఇవ్వబడినవి: బాబు : ప్రభుత్వ మెట్ట, సర్వే నం.203/7, విస్తీర్ణం ఎ.2.63, విస్తీర్ణ ఎకరాలు 0.02.5, హెచ్.ఎస్ : 0.010, ప్లాట్ నం.14, బాబు : ప్రభుత్వ మెట్ట, సర్వే నం.201/1బి 1/32, విస్తీర్ణం : 0.46, విస్తీర్ణం ఎ.లు : 0.02.5, హెచ్‌ఎస్ : 0.010, ప్లాట్ నం.14. సరిహద్దులు : తూర్పు: 25 అ.ల రోడ్, పశ్చిమం: సర్వే నం.203/6 లో భూమి, ఉత్తరం: ప్లాట్ నం.13, దక్షిణం: ప్లాట్ నం.15. కొలతలు: తూర్పు - పశ్చిమం : 50 అ.లు లేదా 15.24 మీటర్లు. ఉత్తరం - దక్షిణం : 22 అ.లు లేదా 6.70 మీటర్లు.

రిజర్వు ధర : రూ. 15,00,000/-
(రూపాయలు పదిహేను లక్షలు మాత్రమే) (షెడ్యూల్ ఏ & బి కొరకు మాత్రమే)

షెడ్యూలు-సి : (శ్రీ ఎస్. మహబూబ్ బాషా తండ్రి ఎస్. నజీర్ భాషాకు చెందిన ఆస్తి)

అనంతపురం గ్రామ పొలం, మరియు రూరల్ పంచాయతీ ఏరియాలోని అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అందులో గల ఆస్తి. ఆస్తి వివరాలు దిగువ ఇవ్వబడినవి: (1) బాబు : ప్రభుత్వ మెట్ట, సర్వే నం.373-1, విస్తీర్ణం ఎ.2.57, విస్తీర్ణ ఎకరాలు 5.28 పైకి 0.05, హెచ్.ఎస్ : 0.020. ప్లాట్ నం.73, (2) బాబు ప్రభుత్వ మెట్ట సర్వే నం.373-3, విస్తీర్ణం ఎకరాలు 6.45, విస్తీర్ణం ఎ.5.28 పైకి 0.05, హెచ్.ఎస్ నం.0.020, ప్లాట్‌నం.73, సరిహద్దులు : తూర్పు: ప్లాట్ నం.74, పశ్చిమం: రోడ్, ఉత్తరం: ప్లాట్ నం.64, దక్షిణం: రోడ్, కొలతలు: తూర్పు - పశ్చిమం : 33 అ.లు లేదా 10.06 మీటర్లు. ఉత్తరం - దక్షిణం : 66 అ.లు లేదా 20.12 మీటర్లు.

రిజర్వు ధర : రూ. 30,00,000/-
(రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)

వేలం వివరాలు :

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
10-02-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జున్నా ఐరన్ మార్కెట్ ఎదురుగా, అనంతపురం-515001, టెలిఫోన్ నం.08554-279777, సెల్ నం.9396643830

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, అనంతపురం శాఖ, 15/703, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, జున్నా ఐరన్ మార్కెట్ ఎదురుగా, అనంతపురం-515001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08554-279777, సెల్ నం.9396643830లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన షెడ్యూల్ ఎ & బి కొరకు మ.01.00 గం.కు మరియు షెడ్యూల్-సి ఆస్తి మధ్యాహ్నం 3.00 గం.లకు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ఖర్చుల కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంభకోణం, తేది : 30.12.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287 టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



తగ్గిన మద్యం ఆదాయం



ఉమ్మడి జిల్లాలో ఒక్క రోజులో
రూ.5.46 కోట్ల విక్రయాలు

☛ గత ఏడాదితో పోలిస్తే తగ్గిన అమ్మకాలు ☛ 30న భారీగా కొనుగోలు చేయడమే కారణం



అనంతపురం జిల్లాలో 2019 నుంచి చివరి రోజు విక్రయాలు

సంవత్సరం	లిక్కర్ కేస్‌లు	బీర్ కేస్‌లు	మొత్తం విలువ (రూ.కోట్లు)
2019	4054	2738	3,76,56,760
2020	2626	1675	3,33,13,470
2021	3596	2099	4,14,34,640
2022	3720	2262	4,43,56,010
2023	3888	2766	5,00,00,000
2024	5281	1465	3,87,00,000

శ్రీసత్యసాయి జిల్లాలో 2019 నుంచి చివరిరోజు విక్రయాలు

సంవత్సరం	లిక్కర్ కేస్‌లు	బీర్ కేస్‌లు	మొత్తం విలువ (కోట్లల్లో)
2019	2098	2005	1,99,23,160
2020	1371	1023	1,75,61,570
2021	1828	1160	2,07,07,170
2022	1870	1387	2,12,60,340
2023	1880	1415	2,46,00,000
2024	2030	1080	1,59,00,000

అనంతపురం అర్బన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): గత ఏడాది కంటే ఈసారి నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం విక్రయాలు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నా రు. అయితే ఒక రోజు ముందే అ ధిక ం గా విక్రయాలు జరగడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. గత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ మంగళవారం యువత తమ స్నేహితులతో కలిసి మద్యం తాగి ఊగారు. నూతన సంవత్సరం 2025ను స్వాగతిస్తూ కొందరు అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసుకొని సంబరాలు చేసుకోగా, ఎక్కువ శాతం యువత మద్యం విందులతో మత్తులో మునిగితేలారు. అర్ధరాత్రి 12 వరకు మద్యం షాపులు, ఒంటి గంట దాకా బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణకు ప్రభుత్వం అనుమతించడంతో మద్యం ప్రియులతో కిటకిటలాడాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు సైతం సాధారణంగా తాగే స్థాయి కంటే రెండు పెగ్‌లు అదనంగా తాగేశారు. 2024 డిసెంబరు ఆఖరు రోజు అనంత జిల్లాలో 3.87 కోట్ల విలువైన మద్యం, బీర్ల విక్రయాలు జరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో 1.59 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో ఒక్క రోజులో రూ.5.46 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అలాగే 2023 సంవత్సరం డిసెంబరు ఆఖరు రోజు అనంత జిల్లాలో రూ.5కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 2.46 కోట్ల మద్యం విక్రయించారు. అనంత ఉమ్మడి జిల్లాలో ఒక్క రోజులో రూ.7.46 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. గత ఏడాదితో పోలిస్తే ఆఖరు రోజు ఈ సారి ఉమ్మడి జిల్లాలో రూ.2 కోట్ల మద్యం విక్రయాలు తగ్గాయి. కాగా ఉమ్మడి జిల్లాలో సాధారణ రోజుల్లో ప్రతి రోజు రూ.4 కోట్ల వరకు మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఐఎంఎల్ డిపో అధికారులు పేర్కొన్నారు. ఈ సారి డిసెంబరు 30న ఒక్క రోజే ఏకంగా రూ.12.15 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు పేర్కొన్నారు. డిసెంబరు 31వతేదీకి ఒక రోజు ముందే న్యూ ఇయర్ వేడుకల కోసం మద్యం కొనుగోలు చేయడంతోనే అత్యధికంగా ఆ రోజు మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. మరోవైపు అనంత జిల్లాలో ఎక్కువ శాతం యువత డిఫెన్స్ మద్యం, కర్ణాటక, తెలంగాణ, గోవా ప్రాంతాల నుంచి ముందస్తుగా మద్యం తెచ్చుకోవడం ద్వారానే ఈ సారి ఆఖరు రోజు ఉమ్మడి జిల్లాలో మద్యం విక్రయాలు తగ్గినట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది కర్ణాటక మద్యాన్ని తీసుకోవడం ద్వారా ఆ జిల్లాలో ఈ సారి మద్యం విక్రయాలు తగ్గినట్లు సమాచారం.

ఒక రోజు ముందే ఎక్కువ మద్యం విక్రయాలు

ఈ ఏడాది డిసెంబరు 31వతేదీకి ఒక రోజు ముందే మద్యం విక్రయాలు భారీ జరిగాయి. ఉమ్మడి జిల్లాలో ప్రతి రోజూ సాధారణ రోజుల్లో రూ.4 కోట్ల దాకా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకుని డిసెంబరు ఆఖరు రోజు కంటే ఒక రోజు ముందు డిసెంబరు 30వతేదీ ఒక్క రోజులో రూ.12.15 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే డిసెంబరు ఆఖరు రోజు మద్యం విక్రయాలు తగ్గినా.. ఆ ముందు రోజు మద్యం విక్రయాలు పెరిగాయి.

- బి. వెంకటనాయుడు, అనంతపురం ఐఎంఎల్ డిపో మేనేజర్

పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు
గడువు పూర్తి

అనంతపురం అర్బన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రబీ సీజన్‌కు సంబంధించి పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువు మంగళవారంతో ముగిసింది. వాతావరణ ఆధారిత బీమాకు సంబంధించి మామిడి పంటకు ఎకరాకు రైతు వాటా రూ.1650 చెల్లిస్తే రూ.33వేలు, టమోటా పంటకు ఎకరాకు రూ.1600లు చెలిస్తే రూ.32వేల బీమాను వర్తింపజేయాలని నిర్ణయించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దిగుబడి ఆధారిత బీమాకు సంబంధించి వేరుశనగ పంటకు ఎకరాకు రూ.480లు చెలిస్తే రూ.32వేలు, జొన్న పంటకు ఎకరాకు రూ.315లు చెలిస్తే రూ.21వేలు, మొక్కజొన్నకు ఎకరాకు రూ.525లు చెలిస్తే రూ.35వేలు, వరి పంటకు ఎకరాకు రూ.630లు చెలిస్తే రూ.42వేలు, పప్పుశనగ పంటకు ఎకరాకు రూ.450లు చెల్లిస్తే రూ.30వేల బీమా మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. ఈ ఏడాది రబీసీజన్‌కు సంబంధించి వాతావరణ బీమా కింద 1189 రైతులు 1711.04 హెక్టార్లకు ప్రీమియం చెల్లించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దిగుబడి ఆధారిత బీమా కోసం 21540 మంది రైతులు 35270.77 హెక్టార్లకు ప్రీమియం చెల్లించారు. రెండింటికి కలిపి 36981.81 హెక్టార్లకు ప్రీమియం చెల్లించారు. రబీ సీజన్‌లో బ్యాంక్‌లో రుణం తీసుకునే రైతులు చాలా తక్కువ. బ్యాంక్‌లో రుణం తీసుకోని రైతులే ఎక్కువగా ఉండటంతో రుణం తీసుకోని రైతులు ఎక్కువ శాతం మంది బయట ప్రీమియం చెల్లించలేదని సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రీమియం శాతం తగ్గినట్లు వ్యవసాయ శాఖ వర్గాలు పేర్కొన్నారు.

తండ్రిని హత్య చేసిన కొడుకు
తల్లిని వేధిస్తున్నందుకు..



ఆదినారాయణ మృతదేహం

బుక్కరాయసముద్రం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో తండ్రి ఆదినారాయణ(54)ని కన్నకొడుకే రోకలిబండతో కొట్టి హత్య చేసిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. మద్యం సేవించి రోజు తల్లిని వేధిస్తున్న నేపథ్యంలో హత్య జరిగినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు... చెన్నంపల్లి గ్రామానికి చెందిన హరిజన ఆదినారాయణ భార్య సులోచనలు కూలి పని చేసుకుని జీవించేవారు. వారికి నాగార్జున అనే కుమారుడు ఉన్నాడు. కొంత కాలంగా ఆదినారాయణ మద్యం సేవించి ప్రతి రోజు భార్యను వేధించేవాడు. ఈ క్రమంలో కుమారుడు నాగార్జున పలుమార్లు తన తల్లిని వేధించవద్దని తండ్రికి హితవు చెప్పాడు. అయినా మార్పు రాలేదు. ఈక్రమంలోనే బుధవారం మద్యం సేవించి వేధిస్తుండటంతో తండ్రితో కుమారుడు గొడవ పడ్డాడు. ఈక్రమంలోనే ఇంట్లో ఉన్న రోకలిబండను తీసుకుని ఆదినారాయణ తలపై మోదాడు. దీంతో తీవ్రంగా గాయపడి ఆయన మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని సీఐ పరిశీలించారు. నిందితుడు నాగార్జున కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కేవీకేల నిర్మాణం పూర్తి చేయండి

2014-19 మధ్య 19 స్టేడియాల మంజూరు

పట్టించుకోని గత వైసీపీ ప్రభుత్వం

కలగానే మిగిలిపోతున్న స్టేడియాలు

ఆటల కోసం...





అన్నింటికీ ఈ ఒక్కటే దిక్కు.. (అశోక్ నగర్‌లోని ఇండోర్ స్టేడియం)



ఉరవకొండలో పిల్లర్లకు పరిమితమైన క్రీడా వికాస కేంద్ర భవనం



ఐదేళ్లుగా నిర్మాణ పనులు ఆగిపోయిన కల్లూరులోని కేవీకే స్టేడియం

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి1: జిల్లాకు మంజూరు చేసిన క్రీడా వికాస కేంద్రాల(కేవీకే) నిర్మాణాలు పూర్తి చేయాలని క్రీడాభిమానులు కోరుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్న 2014-19 మధ్య కాలంలో ఉమ్మడి జిల్లాకు 19 స్టేడియాలు మంజూరు చేసింది. ఇందులో అనంతపురం జిల్లాకు సంబంధించి నార్పల, కళ్యాణదుర్గం, రామగిరి ప్రాంతాలలోని క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం పూర్తి చేసింది. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ, కల్లూరు ప్రాంతాలలోని స్టేడియాలు గత ఐదేళ్ల కాలంలో ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ఇక ఆత్మకూరు, అనంతపురం, శింగనమల ప్రాంతాలకు మంజూరు చేసిన కేవీకేలను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలినవి అతీగతి లేకుండాపోయాయి. ఒక్కో స్టేడియానికి రూ.2కోట్ల చొప్పున గత ప్రభుత్వం నిధులు సైతం కేటాయించింది. అయితే వాటి నిర్మాణం పూర్తి కాలేదు. గత వైసీపీ పాపం కేవీకేలకు చుట్టుకుందని పలువురు విమర్శిస్తున్నారు.

క్రీడా అకాడమీలను ఏర్పాటు చేయాలి



జిల్లా కేంద్రంలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయాలని అనేకమార్లు తోటి క్రీడాకారులతో కలిసి అధికారులకు విన్నవించాం. ఐదేళ్లపాటు అకాడమీలు, స్టేడియాల గురించి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. స్టేడియం నిర్మించి, అకాడమీలు ఏర్పాటు చేసి, సదుపాయాలు కల్పించి ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు తెచ్చి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే నైపుణ్యం గల యువత జిల్లాలో ఉంది. **- సాయిస్వరూప, క్రీడాకారిణి**

అవుట్‌డోర్ స్టేడియం నిర్మించాలి



అనంతపురంలో ఎన్నోఏళ్లుగా ఎదురు చూస్తున్న భారీ అవుట్‌డోర్ స్టేడియం నిర్మించాలి. గత వైసీపీ ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులను మరిచిపోయింది. ఐదేళ్లపాటు క్రీడాశాఖను నిర్వీర్యం చేసింది. 2014-19 మధ్య కాలంలో అధికారంలో ఉన్న అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన స్టేడియాలను, అకాడమీలను రద్దు చేయడం దుర్మార్గం. యువతకు క్రీడా సాధన, వ్యాయామానికి అనుగుణంగా తలమానికంగా స్టేడియం అవసరాన్ని గత వైసీపీ ప్రభుత్వం గుర్తించలేదు. **- బాజీ చౌదరి, అనంతపురం**

నిర్మాణం పూర్తి చేయాలి..



ఉరవకొండకు గత టీడీపీ ప్రభుత్వం స్టేడియం మంజూరు చేసింది. అప్పట్లో కొంత మేర నిర్మాణం చేపట్టారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. స్టేడియం నిర్మాణం పూర్తి చేయాలని పలుమార్లు అప్పటి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఉరవకొండలో క్రీడలు, వ్యాయామం చేయడానికి ఒక్కటి కూడా అనువైన ప్రాంతం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అర్ధంతరంగా నిలిచిపోయిన క్రీడా మైదానాన్ని వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తే ఫలితాలు సానుకూలంగానే ఉంటాయి. **- నిరంజన్‌గౌడ్, ఉరవకొండ**

త్వరలో నిర్ణయం..



స్టేడియాల నిర్మాణం, పూర్తి చేయడమన్నది ప్రభుత్వ పాలసీ. నూతనంగా వచ్చిన ప్రభుత్వం క్రీడా వికాస కేంద్రాలపై త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రస్తుతానికి జిల్లా కేంద్రంలో ఉన్న అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచే అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన క్రీడాపాలసీ క్రీడలు, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఇచ్చే విధంగా ఉంది. క్రీడాపాలసీలోనే క్రీడా మైదానాల నిర్మాణం, ఇతర సదుపాయాల కల్పన చేపడతారని అందరూ ఆశిస్తున్నారు. అర్ధంతరంగా ఆగిపోయిన క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతాం. **- ఉదయ్‌భాస్కర్, డీఎస్‌డీఓ**

డివిజనల్ కేంద్రంలో విధుల్లో చేరిన డీఆర్‌ఎం సీఎస్ గుప్తా



విధుల్లో చేరిన డీఆర్‌ఎం సీఎస్ గుప్తా

గుంతకల్లు, జనవరి1(ఆంధ్రజ్యోతి): రైల్వే డివిజన్‌కు బదిలీపై వచ్చిన డీఆర్‌ఎం సీఎస్ గుప్తా బుధవారం ఉదయం విధుల్లో చేరారు. ఇదివరకు ఇక్కడ డీఆర్‌ఎంగా పనిచేసిన విజయకుమార్ స్థానంలో సీఎస్ గుప్తా నియమితులైన విషయం విదితమే. ఈ మేరకు డీఆర్‌ఎం విజయకుమార్ మంగళవారం సాయంత్రం రిలీవ్ అయ్యి జోనల్ కేంద్రానికి వెళ్లారు. బుధవారం ఉదయం సీఎస్ గుప్తా చార్జ్ తీసుకున్నారు.

గుత్తికోటలో విదేశీ పర్యాటకులు



కోట పైభాగంలో సేదదీరుతున్న విదేశీ పర్యాటకులు

గుత్తి, జనవరి1(ఆంధ్రజ్యోతి): చరిత్ర కలిగిన గుత్తికోటలో లండన్‌కు చెందిన కొందరు బుధవారం పర్యటించారు. నూతన సంవత్సరం కావడంతో పట్టన ప్రజలు, ఇతరులు కూడా గుత్తికోటను సందర్శించారు. గతంలో పట్టణంలోని మాల్ఫ్‌స్మిత్ ఉన్నత పాఠశాల అధికారిగా పనిచేసిన దొర సంబంధీకులు రెవరెండ్ జీ మార్క్స్‌డన్, ఆయన సతీమణి హన్నీమార్క్స్‌డన్, కుమార్తె మిస్ లిజీ ఎలిజిబెత్ భారతి, క్రిష్టోఫర్ మార్క్స్‌డన్‌లు కోటలో నలువైపులా తిరుగాడారు. ముందుగా ఆంగ్లేయుల సమాధులను పరిశీలించారు. తర్వాత హజరత్ సయ్యద్ బాషా దర్గా, గుర్రపుశాల, రాణిమహాల్, ఖిల్లా వరకు తిలకించారు. కోట గైడ్ రమేష్, కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయ్‌భాస్కర్ గుత్తికోట చరిత్ర వారికి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంరక్షణ సమితి సభ్యులు కృష్ణయ్య, శివకుమార్, దాదు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

తాగి గొడవకు వెళ్లి..!



చికిత్స పొందుతున్న నూర్‌మహ్మద్

హిందూపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ కాలనీ ఆటోస్టాండ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గొడవపడ్డారు. శాంతినగర్‌కు చెందిన మహబూబ్ బాషా ఇంటికి వెళుతుండగా ఆటోస్టాండ్ వద్ద ఉన్న నూర్ మహ్మద్ అకారణంగా దాడిచేశాడు. దీంతో మహబూబ్ బాషా తన వద్ద ఉన్న కత్తితో నూర్ మహ్మద్‌ను ప్రతిదాడి చేశాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో తీవ్రంగా గాయపడిన నూర్ మహ్మద్‌ను పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నూర్ మహ్మద్ మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు తెలిపారు. వీరిద్దరి మధ్య గతంలో ఎలాంటి గొడవలు లేవని అన్నారు.

టమోటా కిలో రూ.10



అనంతపురం రూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ. 10తో అమ్ముడు పోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు బుధవారం 500 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ. 8, కనిష్ఠ ధర రూ. 6 పలికినట్లు ఆయన తెలిపారు.

చీనీ టన్ను రూ.25వేలు



అనంతపురం రూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ. 25,190 పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ. 10వేలు, సరాసరి రూ. 14వేలతో అమ్ముడు పోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 25 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

జీడిపల్లికి 873 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

బెళుగుప్ప, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీడిపల్లి రిజర్వాయరుకు ఇన్‌ఫ్లో 873 క్యూసెక్కులు ఉన్నట్లు హంద్రీనీవా అధికారులు తెలిపారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2కు 494 క్యూసెక్కుల వరద వెళుతోంది. ప్రస్తుతం రిజర్వాయరులో 1.681 టీఎంసీల నీరు ఉందని అధికారులు బుధవారం తెలిపారు.



బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర। 7382114647

AJA- Sathish

గాయత్రి జ్యోతిష్యం

పండిట్ ఎస్.వి.శాస్త్రిగారు 50సం॥లుగా ఆంధ్ర, కర్నాటకలో ప్రసిద్ధి చెందినారు. విద్య, స్త్రీ పురుష ప్రేమ, లగ్నం, సంతానం, వ్యాపార ఆర్థిక కుటుంబ సమస్యలకు సంప్ర. 9440532926.

AJA-224925

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

SANTOOR | సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీ | ఆంధ్రజ్యోతి | ABN

అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.

అనంతపురం : వేదిక : JNTU ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ శారదానగర్, అనంతపురం. తేదీ : 04-01-2025, శనివారం. బుకింగ్ కొరకు : 9985410303, 9912737607. సమయం : ఉ॥ 9-00 గం॥లకు. జే.ఎల్.మురళీధర్ చైర్మన్, అనంతపురం అర్బన్ బ్యాంకు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సెల్:9160219998

హిందూపురం : వేదిక : M.G.M.క్రీడా మైదానము, హిందూపురం. తేదీ : 05-01-2025, ఆదివారం. బుకింగ్ కొరకు : 9493422927, 9440323363, 9703618698. సమయం : ఉ॥ 9-00 గం॥లకు. బేవనహళ్ళి ఆనంద్ కుమార్: ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్, హిందూపురం. సెల్:9440073652 8074704783

మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-

యవ్వనపు చర్మ రహస్యం



నిబంధనలు : మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి, ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 2 గంటలు.

Fashion Partner | DIGSEL WOMEN'S | సెల్సియా ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు | selsia TRENDY WOMEN'S

BRA - PANTIES - SLIPS & LEGGINGS | SCAN & BUY | TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner

ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్

ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారదోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.

✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రీయ వ్యవసాయం ✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ

B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.

ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148



న్యూస్ బాక్స్

ఆస్పత్రి ఆర్ఎంఓగా రామకృష్ణ బాధ్యతలు

అనంతపురం టౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): జిల్లా సర్వజనాస్పత్రి ఆర్ఎంఓగా డాక్టరు రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. దాదాపు ఏడాదికిపైగా ఇక్కడ రెగ్యులర్ ఆర్ఎంఓ పోస్టు ఖాళీగా ఉంది. డిప్యూటీ ఆర్ఎంఓలే ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో పదిరోజుల క్రితం ప్రభుత్వం సీనియర్ డాక్టర్లకు ఉద్యోగోన్నతులు కల్పించింది. అందులో భాగంగా కర్నూల్ జిల్లా డీసీహెచ్ఎస్ శాఖలో పనిచేస్తున్న సివిల్ సర్జన్ డాక్టరు రామక్రిష్ణను అనంత ఆస్పత్రికి రెగ్యులర్ ఆర్ఎంఓగా నియమించింది. ఆయన బుధవారం ఆస్పత్రికి వచ్చి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్ఎంఓగా బాధ్యతలు తీసుకున్నారు. నూతన ఆర్ఎంఓకు డిప్యూటీ ఆర్ఎంఓలు, పలువిభాగాల డాక్టర్లు, ఆస్పత్రి స్టాఫ్ నర్సులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఈనెల 7వ తేదీ వరకు సెలవు పెట్టి వెళ్లారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చెన్నేకొత్తపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి 12గంటలు కాగానే కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని పలు శాఖల అధికారులు వెంకటాపురం, అనంతపురం వెళ్లి ఎమ్మెల్యే పరిటాలసునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్‌గేటులో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పాల్గొని కేక్ కట్ చేశారు.

● నార్పల: మండల కేంద్రమైన నార్పలలో బుధవారం నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. నార్పల గాంధీ సర్కిల్‌లో యువకులు, పెద్దలు కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరునూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీడీపీ, వైసీపీ కార్యకర్తలు ఆయా నాయ కుల వద్దకు వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్ఐ నాగరాజు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

ఫ్లెక్సీ చించేశారని పోలీసులకు ఫిర్యాదు



టీడీపీ నాయకుడి ఫ్లెక్సీని చించివేసిన దృశ్యం

చెన్నేకొత్తపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని నరసింగరాయునిపల్లిలో టీడీపీ స్థానిక నాయకుడు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం చించివేశారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మల్లికార్జున గ్రామ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ఇంటి గోడకు ఫ్లెక్సీని ఏర్పాటుచేశాడు. అయితే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దురుద్దేశ్యంతో ఫ్లెక్సీని చించివేశారని ఆయన పోలీసులకు పిర్యాదు చేశాడు. విచారించి సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు మల్లికార్జున తెలిపారు.

ఆ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

● సీపీఐ, సీపీఎం నాయకుల డిమాండ్

అనంతపురం విద్య/కల్చరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని రైతుల ధాన్యం అమ్ముకున్న బీజేపీ నా యకుడు సందిరెడ్డి నారాయణస్వామిపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ బుధ వారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని వజ్రక రూరు, విడపనకల్లు, ఉరవకొండ, గుంతకల్లు మండాలకు చెందిన రైతుల కష్టపడి పండించిన పప్పు శనగలను బీజేపే నేత గోడౌన్‌లో నిల్వ ఉంచారన్నారు. 228 బస్తాలను గోడౌన్‌లో ఉంచితే...రైతుల అనుమతి లేకుండా ఆయన అమ్ముకుని సొమ్ముచేసుకున్నాడని ఆరోపించారు. గత రెండేళ్లుగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా స్పందించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. అదేవిధంగా గిడ్డంగుల్లో రైతులు దాచుకున్న పప్పు శనగ ధాన్యాన్ని అక్రమంగా అమ్మేసిన బీజేపీ నాయకుడు సందిరెడ్డి నారాయణస్వామి, అతడి కుమారుడు వెంకటరమణను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప బుధవారం ఓ ప్రకటనలో కలెక్టర్, ఎస్పీని డిమాండ్ చేశారు. అలాగే ధాన్యం కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని కోరారు.

జరిమానాలతో ఇబ్బందులు

● బస్టాండులో ప్రయాణికులపై ఆర్టీసీ భద్రతా సిబ్బంది ప్రతాపం


జరిమానా కట్టాలంటూ వృద్ధుడితో వాగ్వాదానికి దిగిన ఆర్టీసీ భద్రతా సిబ్బంది

అనంతపురం కల్చరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల ద్వారా జరిమానాలు వసూలు చేసేందుకు ఆర్టీసీ భద్రతా సిబ్బంది అత్యుత్సాహం కనబరుస్తున్నారు. వృద్ధులనే కనికరం లేకుండా అందరిపై విరుచుకుపడుతున్నారు. తమవారిని బస్సు ఎక్కించేందుకు బస్టాండుకు వచ్చామని చెబుతున్నా వినిపించుకోకపోతుండడం వల్ల ప్రయణికులు అసహ నానికి గురవుతున్నారు. బుధవారం ప్రసాద్ అనే వ్యక్తి తన సోదరిని బస్సు ఎక్కించేం దుకు అనంతపురం బస్టాండులోని ఎగ్జిట్ గేట్ గుండా బస్టాండు వెనుక భాగాన రిజర్వేషన్ కౌంటర్ ద్వారం వద్దకు ద్విచక్రవాహనంపై వచ్చాడు. అలాగే మరో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు అల్తాఫ్ కూడా ఇదే మార్గంలో బస్టాండుకు చేరు కున్నారు. గమనించిన ఆర్టీసీ భద్రతా సిబ్బంది వారిని అడ్డుకుని రూ.300 జరిమానా కట్టాలన్నారు. లేదంటే కేసు పెడతామంటూ సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసుకుంటూ భయభ్రాంతులకు గురిచేశారు. దీనిపై ఆర్ఎంకు ఫిర్యాదు చేస్తామని ఆ ప్రయాణికులు ఆర్టీసీ భద్రతా సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అయితే ఎవ్వరితోనైనా చెప్పుకో అంటూ సిబ్బంది తెగేసి చెబుతుండడంతో ప్రయాణికులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. పైగా జరిమానాలతో విరుచుకు పడుతుండడంతో ప్రయాణికులు బేజారెత్తిపోతున్నారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం



మంత్రి కేశవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తమ్మినేని పవన్ , ఎంపీ అంబికాకు బత్తుల కోదండరామిరెడ్డి

అనంతపురం కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : కోటి ఆశల పల్లకిలో ఊరేగుతూ వచ్చిన 2025 ఆంగ్ల నూతన సంవత్స రాదికి జిల్లా వాసులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటా వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు క్యూకట్టారు. పుష్పగుచ్చాలు, మిఠాయి లు, పండ్లు అందజేసి, కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లా అంతటా నూతన సంవత్సర సం దడి కొనసాగింది. ప్రజాపిత బ్రహ్మకు మారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీలు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని కలిసి మిఠాయిలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరాన్ని స్వాగతించా రు. జిల్లా వ్యాప్తంగా వివిధ పలు ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, విశేష పూజాకార్యక్రమా లు నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాకేంద్రంలో ఆర్ఎఫ్ రోడ్డులో ఉన్న లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం, రామచంద్రనగర్‌లోని షిర్డీసాయి ఆలయం, మూడోరోడ్డు సాయినాథమందిరం తదితర ఆలయాల్లో పూజలు నిర్వహించారు.


బీసీ సంఘాల జేఏసీ నాయకుడు రమేష్ గౌడ్‌కు బీసీ నాయకుల సత్కారం


కేక్ కట్ చేస్తున్న అహుడా చైర్మన్ టీసీ వరుణ్

ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో...


పరిటాల ఘాట్ వద్ద పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

రామగిరి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతనసంవత్సర వేడుకలు బుధవారం పరిటాల ఇంటా సందడిగా జరిగాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఉదయం 10 గంటల వరకు వెంకటాపురంలో ఉంటారని సమాచారం అందడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమనులు పెద్ద ఎత్తున గ్రామానికి చేరుకున్నారు. పరిటాల సునీత, పరిటాలశ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలిసి మొదట పరిటాల ఘాట్‌కు వెళ్లి మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. అభిమానులను పుష్పగుచ్చాలు, హారాలు తీసుకురావద్ద సూచించడంతో వాటికి దూరంగానే వచ్చారు. నోటుపుస్తకాలు, పెన్నులు, మొక్కలు తీసుకొచ్చి అందజేశారు. 10గంటల వరకు వెంకటాపురం నాయకులు,కార్యకర్తలతో కిటకిటలాడింది.

● అనంతపురం రూరల్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా సాగాయి. అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులకు, ముఖ్యనాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

● రాప్తాడు: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు నగరంలోని ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పుష్పగుచ్చాలతో ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, డీలర్లు ఎమ్మెల్యేని, ధర్మవరపు మురళిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు ధర్మవరం వెళ్లి పరిటాల శ్రీరామ్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు నారాయణస్వామి, ఇంద్ర, గంగలకుంట రమణ, హంపాపురం జయప్ప, మరూరు గోపాల్, నంబూరి రమణ, సాకే జయరాముడు, సర్పంచులు తిరుపాలు, శీనయ్య, ఉజ్జినప్ప, గోనిపట్ల శీనా, రాప్తాడు బీరన్న, గంగలకుంట కిష్టా, రాజు, వాటర్‌షెడ్ చైర్మన్లు మల్లికార్జున, యోగి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పరిటాల సునీతను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు


ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు


రామలింగారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

టీడీపీ బీకేఎస్ నాయకుల ఆధ్వర్యంలో...

బుక్కరాయసముద్రం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ, నూతన సంవత్సరం 2025 వేడుకలను బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇల్లు కార్యకర్తలు, అనుచరులు, అభిమానులు, నియోజకవర్గ అధికారులతో కిటకిటలాడింది. అలాగే టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, జిల్లా సీనియర్‌నేత ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పర్వతినేని శ్రీధర్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల హనుమంతురెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, డేగల క్రిష్ణమూర్తి ఇళ్ల వద్ద టీడీపీ కార్యకర్తలు, ప్రజలతో సందడి నెలకొంది. వారు తమ నేతలకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, నూతన సంవత్సర వేడుకను ఘనంగా నిర్వహించారు. తమ నేతలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్, లక్ష్మీనారాయణ, ఎస్ నారాయణస్వామి, రామానాయుడు, కేశన్న, రవీంద్రా, ఓబులపతి మల్లేష్‌సురేష్‌చౌదరి, నరేంద్రయాదవ్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


పర్వతినేని శ్రీధర్‌బాబుకు నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు


పసుపుల శ్రీరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అర్బన్ బ్యాంకులో నూతన సంవత్సర వేడుకలు

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): అర్బన్ బ్యాంకులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. స్థానిక సుభాష్‌రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయభవన్ అర్బన్ బ్యాంకులో చైర్మన్ జేఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేశారు. బ్యాంకు వైస్‌చైర్మన్ గోల్డ్ బాషా, డైరెక్టర్లు సుంకర రమేష్, మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణకుమార్, చింతా భాస్కర్, రామాంజినేయులు, వడ్డీ మణి, రమణయ్య, సీఈఓ విజయభాస్కర్, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికులు...

అనంతపురం టౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): జిల్లా సర్వజన బోధనాస్ప త్రిలో పారిశుధ్యకార్మికులు నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. కార్మికులంతా కలిసి కేక్ కట్‌చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. పారిశుధ్య కార్మికులు రాజేశ్వరి, హరి, బాషా, రసూల్, వెంకటేష్, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, లక్ష్మీదేవి, సునీత, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నేతలకు సన్మానం

అనంతపురం విద్య, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ హక్కుల కోసం యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు సాగిస్తోందని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. యూటీఎఫ్ 50 ఏళ్ల స్వర్ణోత్సవాలు ఈ నెల 5,6,7,8 తేదీల్లో కాకినాడలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ సంఘం పూర్వపు నేతలను బుధవారం నగరంలో ఘనంగా సన్మానించారు. పూర్వపు నాయకులు ఇమామ్ సాహెబ్, ఈశ్వరయ్య, రామచంద్రారెడ్డి, సాయినాథ్ బాబు, నాగేంద్ర బాబు, ఓబులేసు, రామకృష్ణ, భాస్కర్, వేణుగోపాల్‌రెడ్డిని శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవింద్‌రాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షులు రామప్ప, సరళ ఇతర నేతలు ప్రమీల, సుబ్బరాయుడు, దేవేంద్రమ్మ, చంద్రమోహన్, తదితరులు పాలొన్నారు.

అలరించిన చిన్నారుల డ్యాన్స్


డ్యాన్సులతో అలరిస్తున్న చిన్నారులు

అనంతపురం కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని లలితకళా పరిషత్, జిల్లా డ్యాన్స్ మాస్టర్ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పరిషత్ ఆవరణలో నిర్వహించిన డ్యాన్స్ షో అదరహో అనిపించింది. కార్యక్రమానికి పరిషత్ కార్యదర్శి పద్మజ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం పలువురు చిన్నారులు పాత, కొత్త సినిమాల పాటలకు అదిరేటి స్టెప్పులతో వీక్షకులను ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్లు లక్ష్మీకాంత్, వన్నూర్, హరిప్రసాద్, విష్ణు, చందు, కుళ్లాయ్, అర్జున్, విజయ్, అస్లాంబాషా తదితరులు పాల్గొన్నారు.

'సంస్థ అభివృద్ధికి తోడ్పడదాం'

అనంతపురం రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): అందరం సమన్వయంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు నిద్దామని విద్యుత్ శాఖాధికారులు పేర్కొ న్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఆ శాఖ ఉన్నతాధికారులకు ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదానం

చెన్నేకొత్తపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్ఎస్‌గేటులో బుధవారం భక్తులు, ప్రజలకు అన్నదానం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎన్ఎస్ గేటు, దామాజుపల్లి అయ్యప్పస్వామి భక్త మండలి ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానంచేపట్టారు.

ఎమ్మెల్యే దగ్గుపాటికి సైఫుద్దీన్ శుభాకాంక్షలు


ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలుపుతున్న సైఫుద్దీన్

అనంతపురం అర్బన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌కు టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ అర్బన్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి పలువురి శుభాకాంక్షలు


ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ శింగనమల నాయకులు

శింగనమల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇంటి వద్ద బుధవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, టీడీపీ నాయకు లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు నోట్‌పుస్తకాలు, పెన్నులతో శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు యవత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకి గంజమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ ఆదినారాయణ, శింగనమల ఆయకట్టు అధ్యక్షుడు గార్లదిన్నె సత్యనారాయణ, హెచ్ఎల్‌సీ దక్షిణ కాలువ ఉపాధ్యక్షుడు కుమ్మెత చంద్రాయుడు, శింగనమల ఆయకట్టు ఉపాధ్యక్షుడు పత్రా ఎర్రిస్వామి, టీడీపీ నాయకులు కాయల అనిల్‌కుమార్, మాసూల చంద్ర మోహన్, గుర్రం లక్ష్మీనారాయణ తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నిరుపేదలకు చీరల పంపిణీ


చీరలను పంపిణీ చేస్తున్న కేశవరెడ్డి, రామలింగారెడ్డి

బుక్కరాయ సముద్రం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలపరిధి లోని తన స్వగ్రామమైన సిద్దరాంపురంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ ద్విసభ్యకమిటీ సభ్యుడు ముంటిముడుగు కేశవరెడ్డి, మండల కన్వీనర్ అశోక్‌తో పాటు మండల టీడీపీ నేతలతో కలిసి ఆయన చీరలను పంపిణీ చేశారు. తొలుత ఆయన నగరంలోని తమ ఇంటి వద్ద మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్త ల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరాది, పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సిద్దరాంపురం గ్రామంలో రూ.3 లక్షల విలువైన చీరలను పంపిణీ చేశారు. నాయకులు కేశన్న, లక్ష్మీనారాయణ, ఎస్ నారాయణస్వామి, చెన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాల రికవరీపై దృష్టి సారించాలి

● ఏడీసీసీ బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జ్, జేసీ శివనారాయణశర్మ


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శివనారాయణ శర్మ

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏడీసీసీ బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణశర్మ సూచించారు. స్థానిక ఎన్టీఆర్ సహకార భవన్‌లో బుధవారం ఏడీసీసీ బ్యాంకు పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సొసైటీల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు చెల్లించాలని తెలిపారు. జిల్లాలో రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌పీఏ తగ్గించాలని సూచించారు. నూతన సంవత్సరం స్ఫూర్తితో బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని, రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. జిల్లా సహకార శాఖ అధికారి (డీసీఓ) అరుణకుమారి, ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖరాణి, ఆప్కాబ్ మేనేజర్ దినేష్, బ్యాంకు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కొరేగావ్ యుద్ధవీరులకు నివాళి

అనంతపురం సెంట్రల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): హక్కులకోసం పోరాటం చేసిన భీమా కొరేగావ్ యుద్ధవీరులకు బుధవారం ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మాట్లాడుతూ బహుజన ఉద్యమాలకు భీమా కొరేగావ్ యుద్ధవీరుల పోరాటం స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, హనుమంతు, ఈశ్వరయ్య, సంపత్‌కుమార్, నారాయణస్వామి, ఆది, వెంకటేష్, మధు, సురేష్ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుడికాలవ కింద చెరువులను నింపాలి

● జిల్లా పండ్ల తోటల రైతుసంఘం నాయకులు


జీడిపల్లి జలాశయం వద్ద పండ్లతోటల రైతు సంఘం నాయకులు

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పీఏబీఆర్ కుడికాలవ కింద ఉన్న చెరువులు, చెక్‌డ్యాంలు, కుంటలను నీటితో నింపాలని జిల్లా పండ్లతోటల రైతుసంఘం నాయకులు కోరారు. వారు బుధవారం పీఏబీఆర్, జీడిపల్లి రిజర్వాయర్లను సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పీఏబీఆర్ కుడికాలవ కింద ఉన్న సగం చెరువులను మాత్రమే నీటితో నింపు తామని జలవనరుల శాఖ అధికారులు చెప్పడం సరికాదన్నారు. జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులు, రైతుల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని సాగునీటికి అవకాశం కల్పించాలన్నారు. పీఏబీఆర్ కుడికాలవ కింద ఉన్న చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి, రైతులు సాగు చేసిన పంటలను కాపాడాలన్నారు. అంతేగాక ఆయా ప్రాంతాలకు తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పండ్లతోటల రైతుసంఘం అధ్యక్షుడు అనంతరాముడు, ఉపాధ్యక్షులు నారపరెడ్డి, ఆనంద్, కార్యదర్శి గోనుగుంట్ల మురళీమోహన్ చౌదరి, సహాయ కార్యదర్శులు సంజీవరా యుడు, రవీంద్రనాయుడు, గిరి, గోవిందు, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

వీధిలైట్ల ఏర్పాటు



వెలుగుతున్న వీధి దీపాలు

తాడిపత్రి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని ఆర్టీటీ కాలనీలో ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి సహకారంతో వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు తెలిపారు. కొన్నిరోజుల క్రితం కాలనీలో ఎమ్మెల్యే పర్యటించిన సమయంలో వీధిదీపాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే అనతికాలంలోనే వీధిదీపాలను ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ద్విచక్రవాహనం చోరీ

గుత్తి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): గుత్తి ఆర్ఎస్‌లోని రైల్వే ఉద్యోగి సుభాష్‌కు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌లో పనిచేస్తున్న సుభాష్ ద్విచక్రవాహనాన్ని రైల్వే స్టేషన్ సమీపంలో తన సేహ్నితుడు రైల్వేక్వార్టర్స్ కాంపౌడ్‌లో ఉంచి విధులకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా చోరీ చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్పెంటర్ల కమిటీ ఏర్పాటు

ఉరవకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఉరవకొండ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలాజీ ఎన్నికయ్యారు. పట్టణంలోని వాల్మీకి కల్యాణ మండపంలో కార్పెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మహబూబ్‌బాషా, ఉపాధ్యక్షుడిగా రెహమాన్, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా అన్వర్, కోశాధికారిగా శ్రీనివాసులు, గౌరవ సలహాదారుగా ఖాజావలి, నూర్‌మహ్మద్‌తో పాటు, మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మహిళ ఆత్మహత్య

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణలోని ఎర్రనేల వీధికి చెందిన రెహనాబీ (32) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన ఖాదర్ బాషా, రెహానాబీకి పదేళ్ల క్రితం వివాహం జరిగింది. సంతానం కలగలేదని మానసిక వేదనతో ప్రతి రోజు కృంగిపోయేదన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీలు

గుంతకల్లుటౌన్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో గురువారం నుంచి సామాజిక తనిఖీ బృందం పర్యటిస్తున్నట్లు ఎంపీపీ మాధవి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సామాజిక తనిఖీ బృందంతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం, 17వ రౌండుకు సంబంధించి ఉపాధి హామీ పథకం పనులు, ఉపాధి హామీ నిధులతో వివిధ శాఖలు చేపట్టిన పనులను గ్రామసాయిలో పది రోజుల పాటు పరిశీలించి గ్రామ సభలను నిర్వహిస్తారు. తరువాత ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా వేదిక ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఓ కృష్ణమూర్తి, ఎస్ఆర్పీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యువకుడిపై చీటింగ్ కేసు

రాయదుర్గం రూరల్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలో లక్కీ అనే యువకుడిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ జయానాయక్ తెలిపారు. లక్కీ డెలివరిబాయ్‌గా పనిచేస్తూ ఒక యువతిని ప్రేమించి మోసం చేయడంతో చీటింగ్ కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసినట్లు తెలిపారు. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

యాడికి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిన్నేపల్లిలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిన్నేపల్లిలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి, శ్రీరాములు, సుంకన్న, శివకృష్ణ పాల్గొన్నారు.

గొలుసు అపహరణ

తాడిపత్రి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాజు లక్రిష్టప్ప వీధిలో మంగళవారం రాత్రి మహిళ మెడలో నుంచి గుర్తుతెలియని దుండగుడు నాలుగు తులాల బంగారం గొలుసును అపహరించాడని పట్టణ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన మేరకు.. రాజ్యలక్ష్మి అనే ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. రాత్రి ఇంటిముందు నీటిని చల్లుతుండగా ఆకస్మాత్తుగా ద్విచక్రవాహనంలో ఒకరు ముందు వెళ్లగా వెనకే నడుచుకుంటూ వచ్చిన మరో వ్యక్తి ఒక్కసారిగా రాజ్యలక్ష్మి మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లాడు. సీసీ పుటేజీల ద్వారా దుండగున్ని గుర్తిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కుర్ణి సమాజ కార్యవర్గం ఎన్నిక

రాయదుర్గం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): చేనేత వర్గంలోని కుర్ణి సమాజ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాంత శ్రీనివాసులు, కార్యదర్శిగా ఇరుమాల్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా ఆర్ ఎస్ఎం నాగరాజు, దబ్బడి వెంకటేశులు, కోశాధికారిగా తిప్పేస్వామిని ఎన్నుకున్నారు.



అధ్యక్షుడిగా ఎన్నికైన మాంత శ్రీనివాసులు

ఊరూరా నూతన సంవత్సర సందడి



ఉరవకొండలో మంత్రి కేశవ్‌కు గజమాలతో సత్కారం, రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులుకు ఆటోడ్రైవర్ల శుభాకాంక్షలు, తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఉరవకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నూతన సంవత్సర వేడుకలను కార్యకర్తల సమక్షంలో జరుపుకున్నారు. టీడీపీ నాయకులు తయారు చేయించిన భారీ కేక్‌ను కట్ చేశారు. భారీ గజమాలతో టీడీపీ నాయకులు మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. పంచాయతీ కార్యాలయ సిబ్బంది తయారు చేయించిన కేకును మంత్రి కట్ చేశారు. అనంతరం కౌకుంట్లలో నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నాయకులు దేవినేని పురుషోత్తం, విజయ్‌భాస్కర్, రామాంజనేయులు, తిమ్మప్ప, రాంబాబు, మల్లికార్జున తిప్పయ్య, శ్రీనివాసులు, వెంకటేశులు, గోవిందు, కేశవానంద, రాజేష్ పాల్గొన్నారు.

● గుంతకల్లుటౌన్: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్‌కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్‌కు కళాశాల డైరెక్టర్ గోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు, ఆధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

● గుత్తి : గుత్తిఆర్ఎస్, గుత్తి పట్టణాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ స్వగృహంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

●గుత్తిరూరల్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌కు, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణకి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీపురంలో ఉపాధి హామీ పథకం కూలీలు పనులు చేసే చోట అక్కడ కేకు కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

●విడపనకల్లు: మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

●బొమ్మనహాళ్: నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కేశవ్‌రెడ్డి, మండల కన్వీనర్ బలరాంరెడ్డి, నాయకులు మల్లికార్జున, ధనుంజయ, నాగరాజు, అనిల్, మోహన్ ఎమ్మెల్యే కాలవకు శుభాకాంక్షలు తెలిపారు.

●పుట్లూరు: ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెస్ రాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డిని మండల టీడీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

● బెళుగుప్ప: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు బొకే ఇచ్చి తెలుగుయువత జిల్లా మాజీ అధ్యక్షుడు తమ్మినేని పవన్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పాటు అంకంపల్లికి చెందిన తమ్మినేని నరసింహులు, తలారి ఈశ్వర్ కూడా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

● రాయదుర్గంరూరల్: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండల కన్వీనర్ హనుమంతుతో పాటు సర్పంచులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును సత్కరించారు.

● రాయదుర్గం : నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

● కళ్యాణదుర్గం : నూతన సంవత్సర వేడుకలను పట్టణంలో ప్రజావేదిక వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయా శాఖల అధికారులు, కూటమి నాయకులు బారులుతీరారు.

● తాడిపత్రి: జేసీ పార్కులో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చిన్నారులతో కలిసి స్టెప్పులు వేశారు. చైర్మన్ సతీమణి జేసీ ఉమారెడ్డితో సెల్ఫీలు దిగడానికి యువతులు పోటీపడ్డారు. అర్ధరాత్రి 12గంటలకు భారీకేక్‌కట్ చేసిన జేసీపీఆర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. శుభాకాంక్షలు చెప్పేందుకు స్థానిక జేసీపీఆర్ నివాసానికి బుధవారం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటెత్తారు.



మంత్రి కేశవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తమ్మినేని పవన్‌కుమార్



కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్



శ్రీపురంలో కేక్ కట్ చేస్తున్న ఉపాధి కూలీలు



మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: మంత్రి

ఉరవకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణానికి మరో 30 ఏళ్ల తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రణాళికలు చేపడుతున్నామని ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో జలజీవన్ మిషన్ కింద రూ.21.54 కోట్లతో చేపట్టనున్న తాగు నీటి పథకం పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఏబీఆర్ నుంచి ఉదిరిపికొండకు నీటి తీసుకొస్తున్నామని, అందుకు సంబంధించిన పైప్‌లైన్ సిద్ధమైందన్నారు. ఇప్పుడు ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు రూ.16 కోట్లతో తాగునీటి పథకం పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. గత ఐదేళ్లలో దేశంలోనే జలజీవన్ మిషన్ కింద వైసీపీ ప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించిందన్నారు. వైసీపీ ప్రచార యావ తప్పా, ప్రజల సమస్యలపై దృష్టి సారించలేదన్నారు. రాష్ట్రానికి మంత్రిని అయినా, నియోజకవర్గానికి మొదటి కూలీనే అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాగు నీటి సమస్య రాకుండా సమగ్ర ప్రాజెక్టు రిపోర్టును తయారు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఈఈ మురళి, డీఈ సర్వీన్, తహసీల్దారు మహబూబ్ బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, టీడీపీ నాయకులు దేవినేని పురుషోత్తం, విజయ్‌భాస్కర్, రామాంజనేయులు, తిమ్మప్ప, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతమ్ పాల్గొన్నారు.



తాగునీటి పథకానికి భూమిపూజ చేస్తున్న మంత్రి కేశవ్

నెట్టికంటి సేవలో మంత్రి పయ్యావుల

గుంతకల్లు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం కసాపురం ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 31వ తేదీ రాత్రి కసాపురం ఆలయంలో నిద్రించి.. మరుసటి రోజు ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. మంగళవారం రాత్రి ఆయన నెట్టికంటి సన్నిధికి చేరుకుని, కాటేజీలో నిద్రించారు. ఈఓ కె.వాణి, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కె. సుగుణమ్మ ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు ఉదయం పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆకుపూజ చట్రంతో కేశవ్ ఆలయ ప్రదక్షిణ చేసి స్వామిని దర్శించుకున్నారు.



పూజలు చేస్తున్న మంత్రి కేశవ్

కన్యకా పరమేశ్వరి ఆలయంలో ధనుర్మాస పూజలు

గుత్తి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం తెల్లవారుజామున నుంచి ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అష్టోతర శతనామార్చన, దూపదీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఉదయం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. పలు దేవాయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

గుమ్మఘట్ట : మండలంలోని వివిధ గ్రామాల్లో నాయకులు, ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా ఆయా గ్రామాలలోని ఆంజనేయస్వామి, శివాలయాలలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం టీడీపీ నాయకులు గిరిమల్లప్ప, సర్పంచులు విప్ కాలవ శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు.

యల్లనూరు: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



గుత్తిలో వాసవీ అమ్మవారు, గుంతకల్లు, యల్లనూరులో వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక అలంకరణ

మృతదేహంతో రాస్తారోకో



మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

ఉరవకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని కొనకొండ్ల సమీపంలో మంగళవారం రాత్రి ట్రాక్టర్, స్కూటర్ ఢీకొన్న ప్రమాదంలో గూళ్యపాళ్యం గ్రామానికి చెందిన సుంకన్న మృతి చెందారు. దీంతో న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు ఉరవకొండ- గుంతకల్లు రహదారిపై ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సీఐ చిన్నగౌస్, ఎస్ఐ నాగస్వామి మృతుడి కుటుంబసభ్యులతో చర్చించారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రైవేట్ క్లినిక్ సీజ్



క్లినిక్‌ను సీజ్ చేస్తున్న డీఎంహెచ్ఓ

పామిడి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ క్లినిక్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి మంగళవారం రాత్రి సీజ్ చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు రాత్రి ఆమె పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎద్దులపల్లిరోడ్డులో క్లినిక్ పేరు మీద అనుమతులు పొంది ఆసుపత్రిగా నడపడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతికి విరుద్ధంగా క్లినిక్ నడుపుతున్నట్లు తెలిపారు. డాక్టర్ అందుబాటులో లేని సమయంలో పార్మసీ చదివిన వ్యక్తి వైద్యం చేస్తున్నారని పేర్కొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా శివశంకర్



నియామక పత్రం ఇస్తున్న నాయకులు

కుందుర్పి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): బీజేపీ కుందుర్పి మండల అధ్యక్షుడిగా డాక్టర్ శివశంకర్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి తలారి సోమశేఖర్ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు ఆధ్వర్యంలో బుధవారం మండల అధ్యక్షుడిగా డాక్టర్ శివశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర, వెంకటేష్, పవన్ యాదవ్, భాస్కర్, కిరణ్, నారాయణ స్వామి, కరేగౌడ, గంగాధర పాల్గొన్నారు.

నిల్వ ఉంచిన పత్తికి నిప్పు

పెద్దవడుగూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్షుంపల్లిలో నాగేశ్వరమ్మ అనే మహిళా రైతుకు చెందిన నిల్వ ఉంచిన పత్తికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాలిపోయింది. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. పత్తిపంటను ఇంటి వరండాలో నిలువ చేశారు. మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో రెండు క్వింటాళ్లమేర అగ్నికి ఆహుతైంది. దీంతో రూ.10వేల మేర ఆర్థికనష్టం వాటిల్లింది. ఇంటిపక్కన ఉన్న పీరా అనే వ్యక్తికి చెందిన ద్విచక్రవాహనం నిల్వ ఉంచిన పత్తి సమీపంలో ఉండడంతో ద్విచక్రవాహనానికి అగ్నికీలకలు వ్యాపించడంతో వాహనం వెనుకభాగం కాలిపోయింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



కాలిపోయిన పత్తి

ఆరేళ్లుగా ఎదురు చూపులు..

● వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం ● హౌసింగ్ లబ్ధిదారులకు అందని బిల్లులు

కణేకల్లు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నపుడు మంజూరు చేసిన ఎన్టీఆర్ హౌసింగ్ స్కీంలో పక్కాగృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకు చాలా మందికి బిల్లులు అందక ఎదురు చూస్తున్నారు. రూ. 1.50 లక్షల వ్యయంతో గతంలో అనేక ఇళ్లు మంజూరు చేసింది. అందులో చాలా మంది ఇళ్లు నిర్మించుకోగా ప్రభుత్వం 60 శాతం మేర బిల్లులు కూడా అందించింది. ప్రభుత్వ చివరి రెండేళ్లలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో ఆలస్యం చేయడంతో అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత 2019 లో వచ్చిన జగన్ ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం పెండింగ్ బిల్లులపై తీవ్ర నిర్లక్ష్యం చూపింది. దీంతో ఆరేళ్ల క్రితం నిర్మించుకున్న లబ్ధిదారులకు నేటికీ బిల్లులు అందని పరిస్థితి ఏర్పడింది. కణేకల్లు మండల వ్యాప్తంగా 2016-17కు సంబంధించి 69 మందికి, 2017-18 సంవత్సరానికి సంబంధించి 311 మందికి, 2018-19 సంవత్సరంలో 422 మందికి బిల్లులు అందాల్సి ఉంది. ఇందులో చాలా మంది అప్పట్లో బేస్‌మెంట్ లెవెల్, రూఫ్‌లెవెల్‌తో పాటు అనేక రూపాల్లో ఉన్నాయి. లబ్ధిదారులకు బిల్లులు మంజూరయ్యే పరిస్థితుల్లో ఎన్నికలు ప్రారంభం కావడంతో వాటని నిలిపేశారు. ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులపై కక్షసాధింపు ధోరణిలో వ్యవహరించింది. అనేక మందికి బిల్లులు రావాల్సి ఉన్నప్పటికీ వాటిని విస్మరించింది. గత టీడీపీ హయాంలో నిర్మించుకున్న అనేక మంది లబ్ధిదారులకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఇప్పటికీ లబ్ధిదారులను వెంటాడుతున్నాయి. ఇటీవలే ఇలాంటి వారి జాబితాను సిద్ధం చేసి పెండింగ్ బకాయిల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి ఇంకా బిల్లులు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు కోసం ఎదురు చూస్తున్నారు.



కణేకల్లులోని హౌసింగ్ కాలనీలో నిర్మించుకున్న ఇల్లు

రూ. 19 వేలు మాత్రమే అందింది



నేను 2018-19 సంవత్సరంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకోగా కేవలం రూ. 19 వేలు సొమ్ము, 30 బస్తాల సిమెంటు మాత్రమే అందాయి. మిగతా బిల్లుల కోసం అధికారులు ప్రభుత్వానికి బిల్లులు పంపగా ఎన్నికలు రావడంతో ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వమైనా బిల్లులు అందిస్తే బాగుంటుంది.

- సుబ్రహ్మణ్యం, కణేకల్లు

ఆరేళ్లుగా ఎదురు చూస్తున్నాం



నేను నిర్మించుకున్న ఇంటికి సంబంధించి ఇంకా బకాయి సొమ్ము అందాల్సి ఉంది. రూ. 1.50 లక్షల సొమ్ముకు గాను రూ. లక్ష మేర అందగా ఇంకా రూ. 50 వేలు రావాల్సి ఉంది. ప్రభుత్వం బకాయి మంజూరు చేయాలని కోరుతున్నాం.

- మంజునాథ్, కణేకల్లు

ఉన్నతాధికారులకు నివేదించాం



ప్రభుత్వ ఆదేశాల మేరకు 2016 నుంచి 2019 సంవత్సరం వరకు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలపై విచారణ చేశాం. ఇంకా ఎంతమందికి బకాయిలు ఉన్నాయనే విషయాలను పూర్తిస్థాయిలో విచారించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. త్వరలోనే పెండింగ్ ఉన్న సొమ్ము అందే అవకాశాలు ఉన్నాయి.

- రామాంజనేయులు, హౌసింగ్ ఏఈ, కణేకల్లు